## 'అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి'

కామారెడ్డి టౌన్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులులేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డీఈవో రాజుకు విద్యార్థి సంఘ నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధారి మండలంలోని పలు పాఠశాలలో మరుగుదొడ్లు లేక విద్యార్థులు పంట పొలాల్లోకి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అనుమతులు లేకుండానే వసతి గృహాలు నడుపుతున్నారని, పుస్తకాల అమ్మకం, ఐఐటీ తరగతుల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు. వెంటనే ఆయా పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.



# జైజై గణేశా

- నేడు వినాయక చవితి
- మట్టి వినాయక విగ్రహాలకు భలే క్రేజ్
- ఈ ఏడాది పెద్ద మొత్తంలో భారీ విగ్రహాల ఏర్పాటు
- జిల్లా కేంద్రంలో పలుచోట్ల ట్రాఫిక్ ఆంక్షలు
- ఆకతాయిలు, అసాంఘిక శక్తులపై పోలీసుల ప్రత్యేక నిఘా
- వినాయక ఉత్సవాలకు సిద్ధమైన ఆయా సంఘాల నాయకులు
- 9 రోజుల పాటు పూజలు అందుకోనున్న వినాయకుడు

కామారెడ్డి టౌన్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లాలో బుధవారం వినాయక చవితి పండుగను జిల్లా ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకోనున్నారు. ఉదయాన్నే తలంటు స్నానాలు ఆచరించి భక్తి శ్రద్ధలతో వినాయక విగ్రహాన్ని ఇళ్లలో ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. వినాయక చవితి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా మంగళవారం మార్కెట్‌లు కిటకిటలాడాయి. వినాయక విగ్రహాలను, తుమ్మి ఆకు, ఒనగాయ, పత్రహరితంతో పాటు పూజ సామగ్రిని కొనుగోలు చేశారు. వినాయకుని ఇష్టమైనటువంటి పండ్లను, ఆకులను కొనుగోలు చేశారు. పాయాసం చేసి వినాయకుడికి నైవేద్యం పెట్టిన అనంతరం పాయాసాన్ని భక్తులు సేవించనున్నారు. జిల్లా కేంద్రంతో పాటు ఎల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద, జుక్కల్, మద్నూర్, భిక్కనూరు, దోమకొండ, మాచారెడ్డి, సదాశివనగర్, గాంధారి మండలాలతో పాటు ఆయా మండలాల్లో, గ్రామాల్లో వినాయక ప్రతిమలను పెట్టేందుకు మండపాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరణలు చేశారు. జిల్లా వ్యాప్తంగా వినాయక మండపాలు సిద్ధమయ్యాయి. వినాయక మండపాలకు గణనాథులను ఊరేగింపుగా తీసుకువచ్చి బుధవారం సాయంత్రం వరకు మండపాల్లో ప్రతిష్ఠిస్తారు. భక్తులు నవరాత్రులు, వినాయకుడికి మండపాల్లో ప్రత్యేక పూజలు చేసి చివరి రోజు స్థానికంగా ఉన్న చెరువుల్లో నిమజ్జనం చేయనున్నారు.

**అంగరంగ వైభవంగా ఉత్సవాలకు సిద్ధం**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ ఏడాది అంగరంగ వైభవంగా (మిగతా 8వ పేజీలో)



కామారెడ్డి డైలీ మార్కెట్‌లో పూజ సామగ్రి కొనుగోలు చేస్తున్న ప్రజలు



బాన్సువాడలో రూట్‌మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ, సబ్ కలెక్టర్

## గణేష్ శోభాయాత్ర రూట్‌మ్యాప్ పరిశీలన

బాన్సువాడ టౌన్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): వినాయక చవితి పండుగను పురస్కరించుకుని బాన్సువాడ పట్టణంలో గణేష్ శోభాయాత్ర రూట్‌మ్యాప్‌ను మంగళవారం ఎస్పీ రాజేష్‌చంద్ర, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి విద్యుత్, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ శోభాయాత్రను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. శోభాయాత్ర నిర్వహించే ప్రదేశాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

**రిపుల్స్ పాఠశాలలో మట్టి వినాయక ప్రతిమల తయారీ**

బాన్సువాడలోని రిపుల్స్ పాఠశాలలో వినాయక చవితిని పురస్కరించుకుని విద్యార్థులు పాఠశాలలో మట్టి వినాయక ప్రతిమలను మంగళవారం తయారు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో ప్రతీ సంవత్సరం మట్టి వినాయకులను విద్యార్థులు తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా యూనిట్‌గా నియోజకవర్గాల పునర్విభజన?







- పునర్ విభజనతో మారనున్న నియోజకవర్గాల సరిహద్దులు
- జిల్లాల విభజనతో ముక్కలుగా బాన్సువాడ నియోజకవర్గం
- కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల పరిధిలో బాన్సువాడ
- కామారెడ్డిలో మూడు.. నిజామాబాద్‌లో ఆరు మండలాలు
- డీలిమిటేషన్ చేస్తే ఒకే జిల్లాకు పరిమితం కానున్న బాన్సువాడ
- వచ్చే ఎన్నికల నాటికి డీలిమిటేషన్ ఉంటుందని రాజకీయ వర్గాల్లో ప్రచారం

కామారెడ్డి, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): వచ్చే సార్వత్రిక ఎన్నికలలోపు నియోజకవర్గాల పునర్ విభజన జరిగే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లోనే కాకుండా అధికార వర్గాల్లోనూ చర్చ జరుగుతోంది. జిల్లాను యూనిట్‌గా తీసుకుని నియోజకవర్గాలను ఏర్పాటు చేసేందుకు కేంద్రం కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా జనాభా లెక్కల కోసం గ్రామం, మండలం, జిల్లా వివరాలను కేంద్రం సేకరిస్తోంది. జనగణన పూర్తయిన తర్వాత పార్లమెంట్ అసెంబ్లీ నియోజకవర్గాలను పునర్ విభజించనున్నట్లు అధికార వర్గాల ద్వారా స్పష్టం అవుతోంది. అయితే గతంలో జిల్లాల విభజన సమయంలో కొన్ని నియోజకవర్గాలు ఉమ్మడి జిల్లాల పరిధిలోనే ఉండిపోయాయి. దీంతో ఆ నియోజకవర్గాల్లో పరిపాలన పరంగా, రాజకీయ పరంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అయితే కేంద్రం చేపట్టనున్న నియోజకవర్గాల పునర్ విభజన జిల్లా యూనిట్‌గానే తీసుకోనున్న నేపథ్యంలో నియోజకవర్గాలన్నీ ఒక జిల్లా పరిధిలోకే రానున్నాయి. బాన్సువాడ నియోజకవర్గం కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల పరిధిలో ఉంది. కేంద్రం చేపట్టనున్న పునర్ విభజనతో బాన్సువాడ కామారెడ్డిలో ఉంటుందా నిజామాబాద్‌కు ఇతర మండలాలను విలీనం చేస్తారా అనేది వేచి చూడాలి.

**జిల్లాల ఏర్పాటుతో ముక్కలుగా నియోజకవర్గాలు**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో అప్పటి ప్రభుత్వం కొత్త జిల్లాలు, మండలాలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి కామారెడ్డి కొత్త జిల్లాను 22 మండలాలతో ఏర్పాటు చేశారు. అయితే కామారెడ్డి జిల్లా పరిధిలోకి కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్ అసెంబ్లీ నియోజకవర్గాలు పూర్తిస్థాయిలో ఉన్నాయి. ఈ నియోజకవర్గాల పాలన మొత్తం జిల్లా అధికార యంత్రాంగం నుంచే కొనసాగుతోంది. అయితే బాన్సువాడ నియోజకవర్గం మాత్రం కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల పరిధిలో ఉంది. బాన్సువాడ నియోజకవర్గ కేంద్రంతో పాటు బాన్సువాడ, బీర్కూర్, నస్రూల్లాబాద్ మండలాలు కామారెడ్డి జిల్లాలో ఉండగా వర్ని, కోటగిరి, రూద్రూర్, చందుర్, మోస్రా, పోతంగల్ మండలాలు నిజామాబాద్ పరిధిలో ఉన్నాయి. ఇలా బాన్సువాడ నియోజకవర్గం సగం కామారెడ్డి, మరో సగం నిజామాబాద్ జిల్లా పరిధిలోనే కొనసాగుతున్నాయి.

**పునర్ విభజనతో బాన్సువాడ ఏ జిల్లాకు?**

కేంద్ర ప్రభుత్వం వచ్చే ఎన్నికల నాటికి నియోజకవర్గాల పునర్ విభజన చేయనున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లా పరిధిలో ఉన్న బాన్సువాడ నియోజకవర్గం ఏ జిల్లాలోకి వెళ్తుందనే దానిపైనే చర్చ సాగుతుంది. జరగబోయే పునర్ విభజనతో ఈ సమస్యకు పరిష్కారం అయ్యే అవకాశం ఉంది. నియోజకవర్గాల పునర్ విభజనతో జనాభాతో పాటు జిల్లానే యూనిట్‌గా పరిగణించనున్నారు. అంటే ఒక నియోజకవర్గం ఒకే జిల్లా పరిధిలోకి రానుంది. దీని ప్రకారం ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాల సరిహద్దులు మారడంతో పాటు కొత్త నియోజకవర్గాలు కూడా ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. రాష్ట్రంలో జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్ విభజన జరగనుంది. కేంద్ర ప్రభుత్వం రూపొందించనున్న చట్టం ప్రకారం పునర్ విభజనతో జిల్లానే ప్రామాణికంగా ఉంటుంది. దీని వల్ల ప్రస్తుతం బాన్సువాడ నియోజకవర్గం కామారెడ్డి, నిజామాబాద్ జిల్లా పరిధిలో విస్తరించి ఉంది. నియోజకవర్గాన్ని ఏదో ఒక జిల్లాకు కేటాయిస్తే సరిహద్దులు మారే అవకాశం ఉంది.

**రెండు అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పడే అవకాశం**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాగా ఉన్నప్పుడు 2008లో నియోజకవర్గాల పునర్ విభజన జరిగింది. అప్పుడు 9 నియోజకవర్గాలుగా ఏర్పడింది. అంతకుముందు 8 నియోజకవర్గాల వారిగానే ఉండేది. ఆ విభజన సమయంలో (మిగతా 8వ పేజీలో)



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎస్పీ రాజేష్‌చంద్ర

**నేరాల నియంత్రణలో..**

## సీసీ కెమెరాల పాత్ర కీలకం

- ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం
- ఎస్పీ రాజేష్‌చంద్ర

గాంధారి, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): నేరాలను నియంత్రించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని ఎస్పీ రాజేష్‌చంద్ర అన్నారు. మంగళవారం గాంధారి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 42 సీసీ కెమెరాలను ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని అని ఆయన అన్నారు. వ్యాపారులు ఎన్నో లక్షల డబ్బులను ఖర్చు చేసి షాపులను ఏర్పాటు చేసుకుంటారని వాటిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ముఖ్యమన్నారు. గాంధారిలో 42 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఈ సీసీ కెమెరాకు జియో ట్యాగింగ్ ద్వారా కామారెడ్డి కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానం చేసి అనంతరం హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేస్తామన్నారు. సీసీ కెమెరాలు ఉంటే నేరస్తులు దొంగతనం చేయాలంటే భయపడతారని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు వ్యాపారస్తులు, ప్రజలు పోలీసులతో సహకరించాలని కోరారు. ప్రజలు ఇంటి ఆవరణలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతీ దేవాలయంలో సీసీ కెమెరా ఉండాలన్నారు. సీసీ కెమెరాలు 24 గంటలు పని చేస్తాయని తెలిపారు. జిల్లాలో నేరాలను అదుపు చేయడానికి పోలీసులతో పాటు వివిధ సంఘాల ప్రతినిధులు భాగస్వామ్యం చేయడం ఎంతో ఆనందంగా ఉందని, కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన ఎస్సై ఆంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ రవి, సంజయ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి, శ్రీనివాసరావు, సిబ్బంది శ్రీధర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలి

**కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్**



దోమకొండలో క్రీడలను ప్రారంభిస్తున్న కలెక్టర్

దోమకొండ, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): క్రీడాకారులు ఆటల్లో గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వన్ అన్నారు. మంగళవారం దోమకొండ మండల కేంద్రంలోని కోటలో గడి ట్రస్ట్, విలేజ్ డెవలప్మెంట్ ట్రస్ట్, యువజన క్రీడా అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన క్రీడలను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి క్రీడలు ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటుగా క్రీడల పట్ల దృష్టి సారించాలని, ప్రభుత్వం క్రీడల పట్ల ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. క్రీడాకారులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయుల, విద్యార్థుల రిజిస్టర్లను, రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జ్యోతి, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, తహసీల్దార్ సుధాకర్, ఎంఈవో విజయ్‌కుమార్, ఏవో మణిదీపిక, జిల్లా క్రీడాధికారి, ఆయా శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలి సస్పెన్షన్

బిచ్కుంద, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని శెట్లూర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు స్వప్నను సస్పెండ్ చేస్తూ విద్యాశాఖాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులు వాంతులు చేసుకున్న సంఘటనకు బాధ్యులైన మధ్యాహ్న భోజన నిర్వహకురాలిని సైతం తొలగిస్తున్నట్లు ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. నాసి రకం వస్తువులను వెంటనే తొలగించాలని ప్రధాన ఉపాధ్యాయుడిని ఆదేశించారు. తాగునీటి సౌకర్యం ఇతర వసతుల ఏర్పాటు కోసం ఉన్నత అధికారులకు నివేదికను అందించి సత్వర పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. శెట్లుర్ గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయురాలిది ఏ తప్పులేదని తహసీల్దార్ వేణుగోపాల్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



కాచాపూర్ విండో ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు

## కాచాపూర్ విండో ఎదుట రైతుల ఆందోళన

- యూరియా అందించాలని డిమాండ్

భిక్కనూరు, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): యూరియా సమస్యను తీర్చాలని డిమాండ్ చేస్తూ భిక్కనూరు మండలంలోని కాచాపూర్ విండో ఎదుట మంగళవారం రైతులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా విండో కార్యాలయం ఎదుట బైఠాయించి తమకు వెంటనే యూరియా కావాలని నినాదాలు చేశారు. ఈ మేరకు రైతులు మాట్లాడుతూ గత 15 రోజులుగా యూరియా కోసం విండో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నామని, సరైనా సమయంలో పంటలకు యూరియా వేయలేక తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. విండో సిబ్బందికి అడిగితే స్టాక్ లేదని, రాగానే సమాచారం ఇస్తామని సమాధానం ఇస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమకు కావాల్సిన యూరియాను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

**కాలభైరవ స్వామి ఆలయంలో**

## వైభవంగా సింధూర పూజలు



సింధూర పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

రామారెడ్డి, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాలభైరవ స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా సింధూర పూజలు నిర్వహించారు. మంగళవారం స్వామి వారికి ప్రియమైన రోజు కావడంతో అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఆలయ గర్భగుడిలో ఆలయ పురోహితులు మంత్రోచ్ఛారణలతో సంతతధారాభిశేకం, క్షీరాభిషేకం, సింధూర, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కామారెడ్డి నుంచి భక్తులు ఆలయానికి పాదయాత్ర నిర్వహించారు. ఆలయ ఆవరణలో ఉన్న బాయి వద్ద స్నానాలు చేసి తడి బట్టలతో దేవున్ని దర్శించుకుని నీటితో దేవునికి స్నానం చేయించారు. కామారెడ్డి జిల్లాతో పాటు రాష్ట్ర రాజధాని హైదరాబాద్, నిజామాబాద్, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, మెదక్, సిద్దిపేట, జగిత్యాల తదితర జిల్లాల భక్తులు అధిక సంఖ్యలో హాజరైన మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు మొక్కులు తీరాలని దండా రూపంలో రూ. 6,860 సమర్పించారు. ప్రత్యేక క్యూలైన్ ద్వారా దేవున్ని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బుర్ల ప్రభురాంచంద్రం గుప్తా, రామారెడ్డి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యం వైద్యాధికారి తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

## పాత పెన్షన్ పోరాట సభ పోస్టర్ ఆవిష్కరణ

కామారెడ్డి టౌన్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో మంగళవారం టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో పాత పెన్షన్ పోరాట సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సార్లు చర్చలు జరిపినా ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో సమస్యల పరిష్కారానికి పోరాడాలని కేంద్ర సంఘం పిలుపు నిచ్చిందన్నారు. అందులో భాగంగా సెప్టెంబరు 1న జిల్లా కేంద్రంలో 10 గంటలకు నిరసన కార్యక్రమం చేపట్టి హైదరాబాద్‌లో నిర్వహించే నిరసనకు వెళ్లనున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తున ఉద్యోగులు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీజీఈజేఎస్‌సీ ప్రధాన కార్యదర్శి దేవేందర్, టీఎన్‌జీవో ప్రధాన కార్యదర్శి నాగరాజు, టీజీవో జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిరెడ్డి, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు లింగం పాల్గొన్నారు.

## ఎరువులు అధికంగా వాడితే భూసారం తగ్గుతుంది


మాట్లాడుతున్న డైరెక్టర్ మార గంగారెడ్డి

జక్రాన్‌పల్లి, ఆగస్టు26 (ఆంధ్రజ్యోతి): పంట సాగులో రైతులు అధికంగా రసాయన ఎరువులు వాడుతున్నారని దీంతో భూసారం తగ్గుతుందని రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని ఇఫ్కో ఆల్‌ఇండియా డైరెక్టర్ మార గంగారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కలిగోట్ గ్రామంలో రైతువేదిక భవనంలో నానోయూరియా, సుస్థిర వ్యవసాయ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో మార గంగారెడ్డి మాట్లాడుతూ రసాయన ఎరువులు అవసరం ఉన్నంత మేరకే పంటలకు పిచికారి చేయాలని పరిమితికి మించి ఎరువులను వాడితే పంట భూములలో భూసారం తగ్గే ప్రమాదం ఉందన్నారు. అనంతరం చింతలూర్ గ్రామంలో ఆదర్శ రైతు చిన్ని కృష్ణుడు వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా వ్యవసాయాధికారి గోవింద్ సందర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి గోవింద్, ఇఫ్కో రాష్ట్ర మేనేజర్ కృపాశంకర్, వ్యవసాయదికారిని దేవిక, గోలిప్యాక్ సింగిల్ విండో చైర్మన్ నాగుల శ్రీనివాస్, మాజీ సొసైటీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మద్దుల రమేష్, ఏఈవోలు శివ, సుభస్య, రైతులు పాల్గొన్నారు.

### గ్లోబల్ సమావేశానికి జక్క రాజేశ్వర్‌కు ఆహ్వానం

ముప్కాల్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ఈనెల 30, 31 తేదీలలో అమెరికాలలో గ్లోబల్ మున్నూర్ కాపు మహాసభకు రావాలని కోరుతూ వేంపల్లి సొసైటీ చైర్మన్ జక్క రాజేశ్వర్‌కు ఆహ్వానం అందింది. గ్లోబల్ సమావేశానికి ఆహ్వానం అందడం పట్ల ముప్కాల్ మండలానికి చెందిన పలువురు నాయకులు ఆయనను అభినందిచారు.

### విద్యార్థులకు పానీయాల పంపిణీ

ముప్కాల్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండలంలోని కిసాన్ నగర్‌లో ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం బాల్కొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పౌష్టిక పానీయాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బాల్కొండ ఎస్సై శైలేందర్, లయన్స్‌క్లబ్ జిల్లా చైర్మన్ చాకులింగం, జ్ఞానసాగర్, దినేష్‌పటేల్, వంశీరెడ్డి, కృష్ణవేణి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

### కుకునూర్ పాఠశాలను సందర్శించిన ఎంఈవో

వేల్పూర్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం కుకునూర్ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను మంగళవారం ఎంఈవో రేణుక సందర్శించారు. ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన మట్టి గణపతులను పరిశీలించి విద్యార్థులకు ఎంఈవో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పతాని గంగాధర్, రవీందర్, చరణ్‌దాస్, నాగరాజ్, అశోక్, మల్కన్న, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

## క్రైం సమాచారం

### అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య

భిక్కనూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): అప్పుల బాధతో జీవితంపై విరక్తి చెంది యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన భిక్కనూరు మండల కేంద్రంలో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. ఎస్సై ఆంజనేయులు తెలిపిన వివరాల ప్ర కారం బండి రాజు(32) గత 10సంవత్సరాల నుండి కిరాణషాపు నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ మధ్యలో కిరాణ దుకాణం సరిగా నడవకపోవడంతో అప్పులు పెరిగి వాటిని ఎలా తీర్చాలని ఎప్పుడు బాధ పడేవాడని, చేసిన అప్పులు తీర్చలేక జీవితంపై విరక్తి చెంది. ఇంట్లో ఎవరు లేనిసమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. మృతుడి భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

### పంటను ధ్వంసం చేసిన కోతులు

ముప్కాల్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన కట్ట గోపి అనే రైతుకు చెందిన మొక్కజొన్న పంటను మంగళవారం కోతులు ధ్వంసం చేశాయి. సుమారు 50 కోతులు ఒక్కసారిగా మొక్కజొన్న పంటపై దాడిచేసి కోతకు వచ్చిన మొక్కజొన్న కంకులను విరిచి ధ్వంసం చేశాయి. ఎకరం విస్తీర్ణంలో మొక్కజొన్నను కోతులు పాడు చేశాయని దీని వల్ల 50వేల నష్టం వాటిల్లినట్లు రైతు కట్టగోపి ఆవేదన వ్యక్తం చేశారు.

### పేకాట రాయుళ్ల అరెస్టు

వేల్పూర్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండల కేంద్రంలో పేకాట ఆడుతున్న నలుగురిని మంగళవారం అరెస్టు చేసినట్లు ఎస్సై సంజీవ్ తెలిపారు. వీరి వద్ద నుంచి రూ. 5000 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

### న్యూసెన్స్ కేసులో ఒకరికి రెండు రోజుల జైలు

వేల్పూర్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం పడిగెల గ్రామానికి చెందిన మీసాల షబరిష్ కు న్యూసెన్స్ చేసిన కేసులో మంగళవారం ఆర్మూర్ సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్ రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధించినట్లు ఎస్సై సంజీవ్ తెలిపారు. షబరీష్ అర్ధరాత్రి పలు సమయంలో డయల్ 100కు ఫోన్ చేసి మిస్‌యూజ్ చేస్తు న్యూసెన్స్ చేసి పోలీసుల సమయాన్ని వృదా చేసినందుకు అరెస్టు చేసి ఆర్మూర్ కోర్టులో హాజరు పర్చగా రెండురోజుల జైలుశిక్ష విధించారని ఎస్సై తెలిపారు.

### ధర్పల్లిలో మూడు ట్రాన్స్‌ఫార్మర్ల చోరీ

ధర్పల్లి, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ధర్పల్లి గ్రామ శివారులోగల వ్యవసాయ పంట పొలాల వద్ద ఉన్న మూడు ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురైనట్లు ఎస్సై కళ్యాణి మంగళవారం తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్లు చోరీ జరిగిన ప్రదేశాన్ని ఆమె పరిశీలించారు. గ్రామ శివారులోగల ఇంద్రగౌడ్ మామిళ్ల ల్యాండ్‌మార్క్ ఏరియాలోగల సందీప్, విజయ్, శ్రీనివాస్‌లకు చెందిన ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురయ్యాయి. ట్రాన్స్‌ఫార్మర్లను పగలగొట్టి అందులోని కాపర్ కాయిల్స్‌ను దొంగలు అపహరించుకుపోయారు. ఈ మేరకు బాధితులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కళ్యాణి పేర్కొన్నారు. దొంగలను త్వరలోనే పట్టుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

### 100కు డయల్ చేసిన ఆకతాయికి జైలు

కమ్మర్‌పల్లి, ఆగస్టు26: (ఆంధ్రజ్యోతి) ఇటీవల తరుచుగా డైల్ 100కు పోన్‌చేస్తు పోలీసులను ఇబ్బందులకు గురిచేస్తున్న కమ్మర్‌పల్లికి చెందిన ఆకతాయి తన్నీరు వెంకటేష్‌కు ఆర్మూర్ ద్వితీయశ్రేణి న్యాయమూర్తి గట్టు గంగాధర్ మడు రోజుల సాధారణ జైలుశిక్ష విధించినట్లు కమ్మర్‌పల్లి ఎస్ ఐ అనీల్ రెడ్డి తెలిపారు. ఫేక్ కాల్స్ చేస్తున్న ఆకతాయి వెంకటేష్‌ను అదుపులోకి తీసుకొని కోర్టుకు హజరుపర్చగా శిక్ష పడినట్లు తెలిపారు. ప్రజలకు అత్యవసర సమయాల్లో సేవలందించే నిమిత్తం ఏర్పాటు చేసిన డైల్ 100ను దుర్వియోగానికి వాడితే శిక్ష తప్పదని ఎస్ ఐ తెలిపారు.

### పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

కోటగిరి, ఆగస్టు26 (ఆంధ్రజ్యోతి): కోటగిరి పోలీస్ స్టేషన్‌లో మంగళవారం కేశ వీరేశం అనే వ్యక్తికి పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను కోటగిరి ఎస్‌ఐ సునీల్ అందజేశారు. పోతంగల్ గ్రామానికి చెందిన కేశ అంజి ఇటీవల తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకుని పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. సీఈఐఆర్ పోర్టల్‌లో పూర్తి వివరాలు పొందుపర్చి పోలీసులు సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. బాధితుడి తండ్రికి సెల్‌ఫోన్ అందజేశారు.

### రెండు వాహనాల ఢీ..పలువురికి గాయాలు

రుద్రూరు,ఆగస్టు26(ఆంధ్రజ్యోతి): రుద్రూర్ మండలం అక్బర్‌నగర్ గ్రామంలో మంగళవారం ఎదురెదురుగా వస్తున్న డీసీఎం వాహనం, కారు రెండు వాహనాలు ఢీకొన్నాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బోధన్ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న డీసీఎం టీఎస్08యూకే 1598 వాహనం బడాపహాడ్ నుండి లాతూర్ వైపు వస్తున్న ఎంహెచ్02బీటీ7602 నెంబర్ గల వెగ్నర్ కారు రెండు వాహనాలు అక్బర్‌నగర్ జాతీయ రహదారిపై ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ రోడ్డు ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న పలువురికి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అద్దె భవనాల్లో గురుకులాలు

- రూ.లక్షల్లో చెల్లిస్తున్న అద్దెలు
- అరకొర వసతులతో విద్యార్థుల అవస్థలు


అద్దె భవనంలో మహాత్మాజ్యోతిబా పూలే పాఠశాల

ఆర్మూర్ టౌన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలో ఉన్న పలు సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలు అద్దె భవనాల్లో ఉండడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. అద్దె భవనాలకు లక్షల్లో అద్దెలు చెల్లిస్తున్నారు. పట్టణంలోని హౌజింగ్ బోర్డులో బీసీ బాలికల గురుకుల పాఠశాల అద్దె భవనంతో కొనసాగుతుంది. అలాగే హౌజింగ్ బోర్డులో గురుకుల మహిళ డిగ్రీ కళాశాల సైతం కొన్నేళ్లుగా అద్దె భవనాల్లో నడుస్తుంది. అదే కాలనీలో సిరికొండ మండలం చీమన్‌పల్లికి చెందిన గురుకుల పాఠశాల అద్దె భవనాల్లోనే ఉంది. మామిడిపల్లిలో తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల అద్దె భవనంలో ఉంది. అలాగే మహాత్మజ్యోతి బాపూలే పాఠశాల పట్టణంలోని విద్యానగర్ లో అద్దె భనంలో ఉండగా రెండేళ్ల క్రితం పెర్కిట్ మహిళ ప్రాంగణంలో మార్చారు. అక్కడ క్రిమి కీటకాలు, పాముల భయం ఎక్కువగా ఉండటంతో కొన్ని నెలల క్రితం మామిడిపల్లిలోని ఓ అద్దె భవంతిలోకి మార్చారు. అలాగే వేల్పూర్ మండలానికి చెందిన ఎస్సీ గురుకుల పాఠశాల పిప్రి రోడ్‌లోని ఆర్మూర్ గురుకుల పాఠశాలల్లో పాత భవంతిలో నిర్వహిస్తుండగా విద్యార్థులు చదువుకొరకు, నిద్రించడానికి ఒకటే రూంను వాడుకోవడంతో విద్యార్థులకు సీజనల్ వ్యాధులు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంది. బీసీ విద్యార్థినిల గురుకుల పాఠశాల, మహిళ డిగ్రీ కళాశాలకు కొటార్మూర్ ప్రాంతంలో స్థలాన్ని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి స్థలాన్ని కేటాయింపజేశారు. కాని నిధుల కొరతతో భవంతులు నిర్మాంచలేరు. అద్దే భవనాల్లో విద్యార్థినిలు చక్కనైనా చదువును అభ్యసిస్తున్నారు. కాని ఆట స్థలాలు లేకపోవడంతో ఆటలకు దూరం అవుతున్నారు. వర్షాకాలంలో విద్యార్థినిల దుస్తువులు ఆరక నానా అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వాలు మారిన విద్యార్థుల అవస్థలను పట్టించుకొనే సంఘాలు కాని నాయకులు కాని లేరని విద్యార్తులు, వారి తల్లిదండ్రులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొ పాఠశాలలో నాలుగు వందల నుండి ఆరు వందల మంది విద్యార్థులు ఉండగా విశాలమైన అద్దె భవంతులు దొరకకా ఇరుకు భవనాలలోనే ఉంటు అద్దె భవనాలకు నెలకు లక్షల్లో అద్దెను చెల్లిస్తున్నారు. లక్షల్లో అద్దెను చెల్లిస్తున్నా విశాలమైన భవంతులు దొరకడం లేదని అధికారులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ గురుకుల పాఠశాలలపై ప్రత్యేక దృష్టి కేటాయించి అన్ని వసతులు కల్పించి సొంత భవనాలను నిర్మించాలని విద్యార్థినిలు వారి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

### ఆయిల్‌పామ్ సాగులో అధిక దిగుబడులు

కమ్మర్‌పల్లి, ఆగస్టు26: (ఆంధ్రజ్యోతి) ఆయిల్ పామ్ పంట సాగుపట్ల రైతులు దృష్టిసారించాలని ఆయిల్‌పామ్ పంట వల్ల రైతులు అధిక దిగుబడులు పొందవచ్చని మండల వ్యవసాయాధికారిని రమ్యశ్రీ సూచించారు. మండలంలోని చౌట్‌పల్లి రైతువేదికలో మంగళవారం గ్రామ రైతులకు ఆయిల్ పామ్ పంటల సాగుపై ఉద్యానవన శాఖ అధికారి రాజుతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్చర్ అధికారి జి నగేష్ గౌడ్, ఏఈవో పద్మ గ్రామ రైతులు పాల్గొన్నారు.

**వేల్పూర్** : ఆయిల్ పామ్ పంట సాగుచేయడం వల్ల రైతులు అధిక దిగుబడులు పొందవచ్చని మండల వ్యవసాయాధికారిని శృతి సూచించారు. మండలంలోని అంక్సాపూర్ గ్రామ రైతు వేదికలో ఆయిల్ పామ్ పంట సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో త్రీయానిక్ కంపెనీ ప్రతినిధి సాయికిరణ్, ఏఈవో ప్రశాంత్, ఆయిల్‌పామ్ క్లస్టర్ ఇన్‌చార్జి తరుణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం

ముప్కాల్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండల కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో మంగళవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్ అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోండి

ముప్కాల్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ప్రజలు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్మూర్ డిపో మేనేజర్ రవికుమార్ కోరారు. మంగళవారం బాల్కొండ మండలంలోని కిసాన్‌నగర్ గ్రామ పంచాయితీలో ఏర్పాటు చేసిన ప్రయాణికుల సదస్సులో ఆయన మాట్లాడుతూ కిసాన్‌నగర్ గ్రామానికి రెండు బస్టాప్‌లను ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రేణుకాదేవి, విడిసి సభ్యులు అశోక్, హన్మాంతు, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

### నీటి సమస్యను పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

ఆర్మూర్ టౌన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రాజారాం నగర్‌లో నీటి సమస్యను పరిష్కరించాలని టీయుసీఐ నాయకులు మగళవారం కమీషనర్ రాజుకు వినతి పత్రం అందజేశారు. గత కొద్ది రోజులుగా మిషన్ భగీరథ నీరు మురికిగా వస్తుందని ప్రజలు తాగడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని అలాగే కాలనీలో డ్రైనేజీలలో మురుగును తొలగించకపోవడంతో మురికి నీరు ఎక్కడిక్కడే నిలిచిపోయి డెంగ్యూ, మలేరియా బారిన పడి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే చర్యలు చేపట్టాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ నాయకులు తుర్పాటి శ్రీనివాస్, ఎండి నజీర్, పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

### చికిత్స పొందుతూ మహిళ మృతి

బోధన్, ఆగస్టు26 (ఆంధ్రజ్యోతి): సాలూర మండలంలోని హున్స గ్రామానికి చెందిన సుమున బాయి(49) అనే మహిళ ఈ నెల 16వ తేదిన ఉదయం పూట పని చేస్తుండగా కాలు జారి ప్రమాదవశాత్తు పడగా చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించడం జరిగిందని బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారని, శివకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నామన్నారు.

### డ్రంకెన్‌డ్రైవ్‌లో ముగ్గురికి జైలు

నవీపేట, ఆగస్టు26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఇటీవల డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ ముగ్గురికి జైలుశిక్ష పడిందని ఎస్ఐ తిరుపతి తెలిపారు. మండలంలోని అభంగపట్నంకు చెందిన ఎం.సాయికుమార్‌కు ఏడు రోజులు, మద్దెపల్లికి చెందిన ఎం.వసంత్‌కు మూడు రోజులు, నాగేపూర్‌కు చెందిన రవికి నాలుగు రోజుల జైలుశిక్ష పడిందని ఆయన పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని ఎస్ఐ పేర్కొన్నారు.

### గుంతలను పూడ్చివేయించిన ఎస్సై

రెంజల్, ఆగస్టు26 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా గ్రామాలకు వినాయకులు తరలించే రోడ్లు గుంతలమయంగా మారడంతో ఎస్ఐ చంద్రమోహన్ రోడ్లపై గుంతలను పూడ్చి వేయించారు. నీలా, కందకుర్తి, తాడ్‌బిలోలి, బోర్గాం గ్రామాలకు వెళ్లే రోడ్డు మార్గం గుంతలమయంగా ఉండడంతో ఎస్ఐ జేసీబీ సహాయంతో గుంతలను పూడ్చివేయించారు.

### సీజనల్ వ్యాధులపై అవగాహన

ఏర్గట్ల, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో డాక్టర్ రక్షిత మంగళవారం ఎస్సీ బాలర వసతి గృహంలో సీజనల్ వ్యాదులపై, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించి, ఆరోగ్య సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఇందిర, హెల్త్ అసిస్టెంట్ పండరి, మోహన్, ఏఎన్ఎమ్ కల్పన, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### నిమజ్జన ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలి

భీమ్‌గల్ , ఆగస్టు26 (ఆంధ్రజ్యోతి): నిమజ్జన ప్రదేశంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సౌకర్యాల సక్రమంగా కల్పించాలని ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా మండల అధికారులను ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని వినాయక నిమజ్జనం చేసే రాగులకుంట ప్రాంతాన్ని పరిశీలించారు. నిమజ్జనం చేసే ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరుగకుండా విద్యుత్ దీపాలు, గజ ఈతగాళ్లు , క్రేన్, భారీ గేట్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు. అలాగే త్రాగడానికి మంచినీరు, మెడికల్ కిట్ అందుబాటులో ఉండేవ విధంగా చర్యలు చేపట్టి, గుంతలు ఉన్న ప్రాంతంలో మొరం పోయించి నిమజ్జన శోభయాత్రకి ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని ఆదేశించారు. నిమజ్జనానికి అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈయన వెంట ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ మహమ్మద్, షబ్బీర్, మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్, ఎంపీడీవో సంతోష్ కుమార్, ఎస్సై సందీప్, నాయకులు ప్రజా ప్రతినిదులు, విద్యుత్ సిబ్బంది మన్సిపల్ సిబ్బంది ఉన్నారు.

**ఆర్మూర్ టౌన్** : నిమజ్జనానికి అంతరాయం లేకుండా చూడాలని మున్సిపల్ కమీషనర్ రాజు అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలో నిమజ్జనం జరిగే చెరువుల వద్ద చేపట్టిన పనులను ఆయన పరిశీలించారు.ఆయన వెంట మున్సిపల్ ఏఈ కిరణ్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేందర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ చందు, రాహుల్, పృధ్వీ తదితరులు పాల్గొన్నారు.

### వ్యర్థాలను తొలగించిన అధికారులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నవీపేట, ఆగస్టు26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని డీ50 ప్రధాన కాలువలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలతో పాటు ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలను అధికారులు జేసీబీ సహాయంతో మంగళవారం తొలగించారు. ఆంధ్రజ్యోతి దినపత్రికలో సోమవారం 'కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు, సక్రమంగా సరఫరా కాని సాగునీరు' అనే వార్తకు అధికారులు స్పందించారు. దీంతో పంచాయతీ కార్యాలయం ముందున్న ప్రధాన కాలువ నుంచి బాసర రోడ్డు మూల మలుపు వరకు కాలువలో పేరుకు పోయిన వ్యర్థాలను తొలగించారు.

### ప్రభుత్వ పాఠశాలలో మాక్ ఎలక్షన్

సాలూర, ఆగస్టు26 (ఆంధ్రజ్యోతి): సాలూర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికలలో విద్యార్థులు తమ ఓటు హక్కులు వినియోగించుని అభ్యర్థులను ఎన్నుకున్నారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి రాజీ మంజూష వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఎంపీ కృషి

నవీపేట, ఆగస్టు26 (ఆంధ్రజ్యోతి): నవీపేటలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కృషి చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీ.మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాష్ రెడ్డిలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ కమ్యూనిటీ హాల్ ప్రహరి గోడ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు నరిన్, శ్రీనివాస్ గౌడ్, రాజేందర్ గౌడ్, శ్రీకాంత్, భూషణ్, రాజశేఖర్, రమణ రావు, ఆనంద్, గణేష్, రాము, రాధ తదితరులు పాల్గొన్నారు.

### 952 సర్వే నెంబర్ సమస్య పరిష్కారం

మోస్రా, ఆగస్టు26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని 952 సర్వే నెంబర్‌లో పది ఏళ్ల నుంచి రైతులు పడుతున్న ఇబ్బందులను గమనించిన జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి, సబ్ కలెక్టర్ వికాస్ ఆదేశాల మేరకు పరిషారమయ్యాయి.ఈ మేరకు తహసీల్దార్ బొడ్డు రాజశేఖర్ బుధవారం సర్వే నెంబర్ 952లో ఉండి వివాదం లేనటువంటి వాటిని అమ్ముకోవచ్చని ఆయన తహసీల్దార్ తెలిపారు.

### ప్రాజెక్టు ప్రధాన కాలువలకు కొనసాగుతున్న నీటి విడుదల

మెండోర, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ఉత్తర తెలంగాణ జిల్లాల వర ప్రధాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిండుకుండల నిండి జలకలను సంతరించుకుందని ప్రాజెక్టు నుంచి ప్రధాన కాలువకు నీటి విడుదల కొనసాగుతుందని ఈఈ చక్రపాణి తెలిపారు. ఈ సందర్భంగా జూన్ 1వ తేదీ నుండి ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతాల నుండి పరసరా ప్రాంతాల నుండి వరద భారీగా చేరడంతో ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు రావడంతో ప్రాజెక్టు వరద గేట్లను ఎత్తి గోదావరిలోకి నీటిని విడుదల చేశారు. రెండు రోజులుగా ప్రాజెక్టులోకి స్వల్పంగా వరద రావడంతో ప్రాజెక్టు గేట్లను మూసివేసి, ప్రధాన కాలువల ద్వారా నీటి విడుదల కొనసాగిస్తున్నారు.

### ఫోన్‌లో వచ్చే లింక్‌లను ఓపెన్ చేయొద్దు

బోధన్, ఆగస్టు26 (ఆంధ్రజ్యోతి): ప్రజలు పీఎం కిసాన్ యోజన, ఇతర వారి పేరిట వస్తున్న లింక్‌లను ఓపెన్ చేయవద్దని బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. ఓపెన్ చేయడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. మండలంలోని కల్దుర్కి గ్రామానికి చెందిన ఒకరు తమ వాట్సాప్ నెంబర్‌కు పీఎం కిసాన్ యోజన యాప్ లింక్ రావడంతో అట్టి దాన్ని ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేయగా ఆధార్, పాన్‌కార్డు డిటైల్స్ ఇవ్వగా రూ.32వేల ఖాతా నుండి వెళ్లిపోయ్యాయని ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. 1930కు ఫిర్యాదు చేయగా 26,601 రూపాయలను సీజ్ చేయబడ్డాయని ఎస్ఐ తెలిపారు.

## మట్టి వినాయకులనే పూజించాలి


మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న దృశ్యం

బోధన్/ జక్రాన్‌పల్లి, ఆగస్టు26 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకులనే పూజించాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. వినాయక చవితి సందర్భంగా మంగళవారం బోధన్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో మట్టి వినాయకుల విగ్రహాలను సబ్ కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్, సీపీ వెంకట నారాయణ, లయన్స్ బసవేశ్వర్ రావు, రామకృష్ణ, శ్రీనివాస రాజు, విద్యావికాస్ శ్రీనివాస్, గోపాల్ రావు, రాధాకృష్ణ, ముత్తయ్య, శంకర్, సుబ్బారావు, ఆదినారాయణ రెడ్డి, చలాసాని శ్రీకాంత్, తహసీల్దార్ విఠల్, ఏవో వెంకటేశ్వర్లు, సాలూర తహసీల్దార్ శశిభూషణ్, నజీర్, సమత తదితరులున్నారు.



మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి

**మాక్లూర్** : పర్యావరణాన్ని పరిరక్షించాలంటే మట్టి వినాయకులనే ప్రతీ ఒక్కరు పూజించాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని అమ్రాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మట్టి వినాయకులను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**భీమ్‌గల్** : పట్టణ కేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలో వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ఉచితంగా మట్టి గణపతి అందజేయనున్నట్లు ఏవో నర్సారెడ్డి తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నర్సారెడ్డి తెలిపారు.

**ముప్కాల్** : ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన బ్రహ్మదండి మల్లుబాయి చిన్నయ్యల జ్ఞాపకార్థం మట్టి గణపతులను పంపిణీ చేయనున్నారు.

**న్యూ హరిజోన్స్ పాఠశాలలో**

న్యూ హరిజోన్స్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులు మట్టి గణపతులను తయారు చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఆర్మూర్ టౌన్** : ప్రజలు మట్టి గణపతులను పూజించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటును అందించాలని సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి అన్నారు. ఈ కార్యక్రమంలో సేవ్‌లైఫ్ ఫౌండేషన్ చైర్మన్ చౌల్ సాయిప్రభాస్, న్యాయవాదులు జెస్సు అనిల్, జగదీష్, గట్టడి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

**కోటగిరి** : మట్టి వినాయక విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని పోతంగల్ ఎంఈవో శంకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిలు, వివేకానంద యూత్ సభ్యులు మోహన్, ఉపాధ్యాయులు నాగనాథ్, శివ తదితరులఉ పాల్గొన్నారు.

**నవీపేట** : మండలంలోని మోకన్‌పల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులు మట్టి గణపతులను తయారు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిణి కవిత, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

### సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

కమ్మర్‌పల్లి, ఆగస్టు26: (ఆంధ్రజ్యోతి) మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన ఇద్దరికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంగళవారం గ్రామ కాగ్రెస్ నాయకులు బాదితు ఇండ్లకు వెల్లి పంపిణీ చేశారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు తిప్పిరెడ్డి శ్రీనివాస్, తక్కూరి దేవేందర్, బద్దం రమేష్ రెడ్డి, కొమ్ముల రవిందర్, కొమ్ముల శ్రీనివాస్, లక్ష్మణ్, బద్దు నగేష్, సరసం చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కమ్మర్‌పలల్లి లో..** కమ్మర్‌పల్లి మండల కేంద్రానికి చెందిన ఐదు మంది బాదితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మండల కాంగ్రెస్ అద్యక్షుడు సుంకెట రవి మండల నాయకులు పంపిణిచేశారు. కార్యక్రమంలో నాయకులు, లబ్దిదారులు పాలొన్నారు.

**ఆర్మూర్ టౌన్** : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ కౌన్సిలర్ రంగన్న పలువురి లబ్దిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**ఏర్గట్ల** : మండల కేంద్రానికి చెందిన మునిమాక్యం లక్ష్మీకి మంజూరైన రూ.20 వేల చెక్కును కాంగ్రెస్ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నేల్ల శివకుమార్, గడ్డం జవీన్, ముస్కు మోహన్, రాములు, రాజారం పాల్గొన్నారు.

### స్నేహితురాళ్ల గాజుల దినోత్సవం వేడుకలు

వేల్పూర్, ఆగస్టు26 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం రామన్నపేట్ లో మహిళా మిత్ర బృందం ఆధ్వర్యంలో మంగళవారం స్నేహితురాళ్ల గాజుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళ మిత్ర బృందం అధ్యక్షురాలు కంకనాల అనురాధ మాట్లాడుతూ స్నేహ బంధానికి ఈ గాజుల దినోత్సవం మరింత బలోపేతం చేస్తుందన్నారు.

### గ్రామాల్లో ఇంటింటా జ్వర సర్వే

డొంకేశ్వర్ , ఆగస్టు26 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న నేపథ్యంలో వాటిని ప్రారంభంలోనే అరికట్టాలని డొంకేశ్వర్ మండల వైద్యాధికారి సుభాకర్ అన్నారు. డొంకేశ్వర్ మండలంలోని సిర్పూర్, దత్తాపూర్ గ్రామాల్లో చేపడుతున్న జ్వర పీడితుల గుర్తింపు సర్వేను పరిశీలించారు. ఆశావర్కర్లు ఇంటింటికి తిరుగుతూ కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేస్తున్నారు. జ్వరంతో బాధపడుతున్న వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా టెస్టులు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సురేందర్, ఆశా కార్యకర్తలు శిరీష, వీణ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆర్మూర్ , ఆగస్టు26 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామానికి చెందిన మీసుగు నరేస్ కుటుంబానికి గ్రామస్థులు, దాతలు రూ. 45వేలు ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు. నరేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుస్తపురం గంగారెడ్డి, మీసుగు రాజేశ్వర్, సొక్కం సంజీవ్, శాంతికుమార్, సిందుకర్ చరణ్, కాటిపల్లి గంగారెడ్డి, రంజీత్, నాగరాజు, శ్రీకాంత్, గిరీష్, సాగర్, రాజు పాల్గొన్నారు.

### పెర్కిట్ పాఠశాలలో విద్యార్థినుల స్వీయ రక్షణకై శిక్షణ

ఆర్మూర్ , ఆగస్టు26 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మున్సిపల్ పరిధి పెర్కిట్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థినిలకు స్వీయ రక్షణ పై శిక్షణ ఇచ్చారు. అభయ భవిత ఫౌండేషన్ ప్రతినిధి దినాకర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### కిసాన్‌నగర్‌లో కంటి వైద్య శిబిరం

ముప్కాల్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండలంలోని కిసాన్‌నగర్ లయన్స్ భవనంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరాన్ని మంగళవారం నిర్వహించారు. కంటి వైద్యులు డాక్టర్ పుణ్యారాజ్ 20 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై శేలేందర్, లయన్స్‌క్లబ్ జిల్లా చైర్మన్ చాకులింగం, సాగర్‌రెడ్డి, దినేష్‌పటేల్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

### ఫుడ్ సేఫ్టీ పై వీధి వ్యాపారులకు అవగాహన

ఆర్మూర్ టౌన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ మహిళ భవనంలో మెప్మా ఆధ్వర్యంలో నెస్‌లె, నాస్వి సంస్థ వీది వ్యాపారులకు మంగళవారం ఫుడ్ సేఫ్టీపై అవగాహన కల్పించారు. వీది వ్యాపారులు, ఆహార విక్రయదారులు పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజు, ఫుడ్ సేఫ్టీ ఇన్‌స్పెక్టర్ నవిత, రాజీవ్‌కుమార్, దినకర్, ఉదయశ్రీ, రాజలింగం పాల్గొన్నారు.

### అగ్రి వర్సిటీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

రుద్రూరు, ఆగస్టు26 (ఆంధ్రజ్యోతి): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విద్యాలయం, ప్రాంతీయ వరి, చెరకు వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల, కృషి విజ్ఞాన కేంద్రం, ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాల ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ప్రాంతీయ వరి, చెరకు వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల, కృషి విజ్ఞాన కేంద్రం, ఆహార విజ్ఞాన కళాశాల రుద్రూర్ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

### ఆటో డ్రైవర్లు తప్పకుండా యూనిఫాం ధరించాలి

బోధన్, ఆగస్టు26 (ఆంధ్రజ్యోతి): ఆటో డ్రైవర్లు తప్పకుండా తమ ఆటో యూనిఫాం ధరించాలని ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని బస్టాండ్ ప్రాంగణంలో వందమంది ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు తదితరులున్నారు.

### వైద్య శిబిరం

సాలూర,ఆగస్టు26(ఆంధ్రజ్యోతి): సాలూర మండలం హున్స గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవా మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ వారు సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామస్థులకు కంటి మరియు షుగర్ పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ ఐ క్యాంప్ చైర్మన్ సూరాబత్తుని శ్రీనివాస్ రావు, అధ్యక్షులు లయన్ ఎం.గోవింద్ రెడ్డి, కార్యదర్శి పోశెట్టి, కోశాధికారి సత్యనారాయణ, హనుమంతు రావు, డాక్టర్ అజయ్, గ్రామస్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

## 'టీయూ అభివృద్ధికి రూ.వెయ్యి కోట్లు కేటాయించాలి'

డిచ్‌పల్లి, ఆగస్టు26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విశ్వవిద్యాలయం అభివృద్ధికోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.వెయ్యి కోట్ల ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు విరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆరోపించారు. విశ్వవిద్యాలయంలో మౌలిక సదుపాయాలు లేవని మెడికల్ ఎమర్జెన్సీ వస్తే నర్సులు, డాక్టర్లు లేరని, ఎమర్జెన్సీ వాహనం కూడా లేదని ఆరోపించారు. టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు రెహమాన్, రఘురాం, భరత్, సంజీవ్, చందు, సాయి, అజయ్, భార్గవి, మోక్షిత్, భీమేష్, ప్రభాస్, పీర్‌సింగ్ పాల్గొన్నారు.

## తెరుచుకున్న రైల్వే గేటు

డిచ్‌పల్లి, ఆగస్టు26 (ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి మండలకేంద్రంలోని ఉన్న రైల్వే గేటును గత నాలుగురోజులుగా రైల్వే అధికారులు మరమ్మతులు చేపట్టారు. మూసిన రైల్వేగేటును మంగళవారం అధికారులు తెరవడంతో రాకపోకలు ప్రారంభమయ్యాయి.



డిచ్‌పల్లిలో తెరుచుకున్న రైల్వే గేటు ఇదే..

### పర్యావరణ హితం కోసం..

## యువ యూత్ సేవలు

» యువ యూత్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల ఉచిత పంపిణీ



మట్టి గణపతి విగ్రహాలను తయారు చేస్తున్న యూత్ సభ్యులు



పంపిణీకి సిద్ధంగా ఉన్న మట్టి వినాయక విగ్రహాలు

లింగంపేట, ఆగస్టు26(ఆంధ్రజ్యోతి): రోజు రోజుకూ పర్యావరణం కలుషితం అవుతోందని, దీన్ని సాధ్యమైనంత వరకు తగ్గించి ముందు తరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు అందించాలని, ఇందుకు ప్రతీఒక్కరు ముందుకు రావాలని కోరుతోంది యువ యూత్. లింగంపేట మండల కేంద్రంలోని యువయూత్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు గత 15 ఏళ్లుగా మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేస్తూ మండల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, నాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు విద్యార్థులు, ప్రతీ ఒక్కరు కృషి చేయాలని వారు కోరుతున్నారు. ప్రతీ ఏటా కొన్నిలక్షల పీఓపీ ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారు చేసిన విషపూరితమైన రంగులు అద్దిన వినాయకులను నీటిలో నిమజ్జనం చేయడం ద్వారా నీటి కాలుష్యంతో పాటు గాలి, వాతావరణ కాలుష్యం ఏర్పాడుతుందని పర్యావరణ ప్రేమికులు, శాస్త్రవేత్తలు చెబుతున్న ప్రజలు పట్టించుకోవడం లేదని యువ యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందులో బాగంగా ప్రతీ ఏటా 5వేల నుంచి 10వేల వరకు మట్టితో చేసిన వినాయకులను మండలంలోని పాఠశాలలు, బస్టాండ్‌లతోపాటు గ్రామాలలోను ఇంటింటికీ పంపిణీ చేసి మట్టి వినాయకులను పూజించాలని ఉచితంగా పంపిణీ చేస్తున్నారు.

### 5రోజులుగా 20మంది యువకులతో..

మండలంలోని 20మంది యువకులు గత ఐదు రోజులుగా మట్టి వినాయకులను తయారు చేయడానికి కుమ్మరి మట్టితో పాటు గరుగుమట్టి, కరకులను ఉపయోగించి మట్టిని తయారు చేసుకుని ఐదు రకాల గణపతి నమూనా ముద్రలను కొనుగోలు చేసి వినాయక ప్రతిమలను తయారు చేస్తున్నామని చెప్తున్నారు. ఈ ఏడాది మండలంలో 5వేల మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉంచామని పండుగ రోజు ఇంటింటికీ వెళ్లి పంపిణీచేసి వారికి మట్టి వినాయకుని పూజించడం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరిస్తామని ఆయన తెలిపారు. యువ యూత్ చేస్తున్న సేవలను గుర్తించి యువకులు మరింత మంది ముందుకు రావాలని ఆయన కోరారు.

### విఘ్నాలను తొలగించే స్వామి

# గణనాథ నమోస్తుతే

» కొలువుదీరనున్న గణపతులు
» గ్రామాలకు తరలిన భారీ విగ్రహాలు
» ముస్తాబైన మండపాలు
» ఘనంగా ఆగమన వేడుకలు
» నగరంలో సందడి



నగరంలో ఏర్పాటు చేసిన దుకాణంలో గణపతి విగ్రహాన్ని కొనుగోలు చేస్తున్న మహిళలు



విగ్రహాన్ని బైకుపై తీసుకెళ్తున్న యువకులు



మార్కెట్‌లో వ్యాపారుల వద్ద పూజా సామగ్రిని కొనుగోలు చేస్తున్న భక్తులు

### ఘనంగా ఆగమన వేడుకలు

గణపతి ఉత్సవాల్లో భాగంగా ఆగమన వేడుకలు ఘనంగా సాగాయి. గతంలో ఒకటి రెండు చోట్ల మాత్రమే ఆగమన వేడుకలు నిర్వహించగా ఈయేడాది ఆగమన ఉత్సవాల వేడుకలు జోరుగా సాగాయి. గణపతి నిమజ్జనోత్సవాన్ని నిర్వహించిన తరహాలోనే ఆగమన ఉత్సవ వేడుకలను నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. విద్యుత్ దీపాలతో రథాలను అలంకరించి గణనాథున్ని శోభాయాత్రగా డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ మండపాలకు తరలించారు.

నిజామాబాద్ కల్చరల్, ఆగస్టు26(ఆంధ్రజ్యోతి): విఘ్నేశ్వరాయ వరదాయ సుప్రియాయ.. లంబోదరాయ సకలాయ జగద్ధితాయ.. నాగాననాయ శ్రుతియజ్ఞ విభూషితాయ.. గౌరీసుతాయ గణనాథ నమో నమస్తే.. అంటూ భక్తులు గణనాథున్ని పూజిస్తారు. విఘ్నాలను తొలగించి మేము చేపట్టే పనిలో విజయం చేకూరేలా దీవించు తండ్రి అని ఆరాధిస్తారు. ప్రతీయేటా భాద్రపద చవితి రోజు కొలువుదీరే గణపతిని భక్తులు పూజించడం సంప్రదాయంగా వస్తోంది. 9రోజులు విఘ్నేశ్వరుడు భక్తులచే పూజలు అందుకునే గణనవరాత్రులుగా ఖ్యాతి గడించింది. తొమ్మిది రోజుల్లో విఘ్నేశ్వరుడు రోజుకో రూపంలో దర్శనం ఇస్తాడు. జిల్లావ్యాప్తంగా గణనాథులు పూజలు అందుకునేందుకు సిద్ధమయ్యాయి.

### వివిధ రూపాల్లో విఘ్నేశ్వరుడికి పూజలు

తొమ్మిది రోజుల పాటు గణనాథున్ని వివిధ రూపాల్లో భక్తులు పూజిస్తారు. అందులో హేరంబుడు గణపతిని మనకు భద్రత, రక్షణ ఇచ్చే దైవంగా అపమృత్యుదోశ నివారణకై పూజలు నిర్వహిస్తారు. లంబోదరుడిగా భక్తుల కోపాలను, ఆందోళనలను, ఆవేశాలను తగ్గించి మనస్సును స్థిమితం చేసే రూపంలో కొలుస్తారు. విపత్కర పరిస్థితుల్లో బుద్ధి కుశలతను చూపడానికి వరసిద్ధి వినాయకుడిగా భక్తులచే పూజలు అందుకుంటాడు. మహాగణపతిగా శరీర సంబంధమైన వ్యాధులను నివారణ చేయడానికి ధన్వంతరి రూపంలో భక్తులు భావించి ఆరాధిస్తారు. ఇలా ప్రతీచోట నవరాత్రి ఉత్సవాల్లో గణపతిని ఆరాధించడం వల్ల స్వామి అనుగ్రహం పొందుతారు.

### పత్రాలతో గణపతికి ఆరాధన ప్రత్యేకం

గణపతిని వినాయక చవితి రోజున భక్తులు పూజిస్తారు. పూజలో గణపతికి పూలకంటే పత్రాకే అధిక ప్రాధాన్యత ఉందని శాస్త్రం చెబుతోంది. గణపతి పూజలో మాచిపత్రం తలనొప్పులు పోయి కళ్లు శుభ్రంగా ఉంటాయని, బృహతిపత్రంతో క్షయ, ఉబ్బసం, దగ్గు, బిల్వపత్రంతో పూజించడం వల్ల జీర్ణాశయం సమర్థవంతంగా పనిచేస్తుందని, గరికతో పూజించడం వల్ల యాంటి బయోటిక్‌గా పని చేస్తోంది. దుత్తూరపత్రం పూజించడంతో మనిషికి వాతావరణానికి అనుగుణంగా వెచ్చదనం అందిస్తుందని, బదరీపత్రంతో జీర్ణకోశ వ్యాధులు, మంటలు తగ్గిస్తాయని, అపామార్గ పత్రంతో దంత వ్యాధులు నయమవుతాయని, తులసీ పత్రంతో స్త్రీలకు సౌభాగ్యం, చర్మరోగులు అరికడతాయని, చూతపత్రం వల్ల రక్త అతిసారం తొలగిపోతాయని, కరవీపత్రంతో పేగులు సమృద్ధిగా పనిచేస్తాయని, విష్ణుక్రాంత వల్ల పైత్య, జ్వారా లు తగ్గుతాయని, దాడిమిపత్రం వల్ల చిగుర్లు వంటి వ్యాధులు తొలగిపోతాయని అర్కపత్రం వల్ల మూర్ఛ, పక్షవాతం వంటి వ్యాధులు తొలగిపోతాయని ఆయుర్వేద శాస్త్రం చెప్తోంది.

### గణపతి ఉత్సవాలకు మండపాలు ముస్తాబు

గణపతి ఉత్సవాలకు మండపాలు ముస్తాబయ్యాయి. రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత ఇందూరు పట్టణం గణపతి ఉత్సవాలకు పెట్టింది పేరుగా ఉంది. దీంతో యేటికేడు కొత్త హంగులతో ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈయేడాది పలు ప్రాంతాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించడానికి ఈపాటికే ముంబాయి, కలకత్తా, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి కళాకారులను పిలుపుచొని మండపాలను ముస్తాబు చేశారు. తెలంగాణలోనే అతిపెద్ద మట్టి విగ్రహం రవితేజ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా కొన్ని ప్రాంతాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రత్యేక ఆకర్షణ ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేశారు.

### మార్కెట్ సందడి

వినాయక చవితి పర్వదినం సందర్భంగా మార్కెట్ సందడి వాతావరణం నెలకొంది. హైదరాబాద్, ముంబాయి, పూనే తదితర ప్రాంతాల నుంచి తెచ్చిన భారీ విగ్రహాలను మండపాలకు తరలించడంతో రోడ్లన్నీ రద్దీగా మారాయి. జిల్లా కేంద్రంలో తయారైన భారీవిగ్రహాలు గ్రామాలకు, ఆయా మండపాల నిర్వాహకులు తరలించారు. గతంలో కంటే ఈసారి గణనాథ మండపాలు అధికం కావడంతో వ్యాపారులు పెద్దఎత్తున గణపతి విగ్రహాలను తయారు చేయడంతోపాటు ఇతర ప్రాంతాల నుంచి గణనాథులను తీసుకువచ్చి అమ్మకాలు సాగించారు. పూజా సామగ్రితోపాటు పూలు, పండ్లు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. జిల్లాకేంద్రంలోని ప్రధాన మార్కెట్ అయిన గాంధీచౌక్, కంఠేశ్వర్ బైపాస్‌రోడ్ చౌరస్తా, మల్టీప్లెక్స్ చౌరస్తా, గోల్‌హనుమాన్, హనుమాన్ జంక్షన్, రైల్వేకమాన్, రైల్వేస్టేషన్, వీక్లీమార్కెట్ తదితర ప్రాంతాలు సందడిగా మారాయి.

### తడపాకల్ పుష్కరఘాట్ వద్ద

## వసతుల కరువు

» వసతులు లేక భక్తులకు ఇబ్బందులు
» అభివృద్ధి పేరుతో డబ్బులు వసూలు!

ఏర్గట్ల, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): పవిత్ర గోదావరి నది తడపాకల్ పుష్కర ఘాట్ వద్ద కనీస వసతులు కరువయ్యాయి. అక్కడకి వచ్చే భక్తులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఏర్గట్ల మండలం తడపాకల్ గత కొన్నేళ్లుగా నిర్లక్ష్యానికి గురవుతోంది. గోదావరి నది వద్ద రెండు పర్యాయాలు జరిగిన గోదావరి పుష్కరాల్లో ఊహించని స్థాయిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆ సమయంలో తడపాకల్ అనునిత్యం లక్షకు పైగా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. ఈ ప్రాంత ప్రజలే కాక దూర ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చి ప్రతీ మొక్కును గోదావరి వద్ద చెల్లించుకుంటారు. ఇప్పటికీ ప్రతి శుక్ర, సోమవారాల్లో వందలాది మంది భక్తులు మొక్కులు తీర్చుకోవడం కోసం వస్తుంటారు. అయితే ఇక్కడికి వచ్చే భక్తులకు మాత్రం మరుగుదొడ్లు, విశ్రాంతి గదులు, శార్థమంటపాలు, తాగునీటి వ్యవస్థ, దుస్తులు మార్చుకొనే గదులు ఆనవాలు లేకుండా పోయాయి. ఘాట్‌లకు ఇరువైపుల ఇనుప రాడ్‌లతో ఏర్పాటు చేశారు. కానీ అవేవి ఇప్పుడు కనిపించడం లేదు. భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నీ నామరూపాలు లేకుండా పోవడమే కాక గదులల్లో చెత్తాచెదారంతో నిండిపోయాయి. తాగడానికి కనీసం నీటి సౌకర్యం లేదు. అభివృద్ధి పేరిట గ్రామంలోని కొందరు చిరు వ్యాపారస్థుల వద్ద, వాహనధారుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పుష్కర ఘాట్ వద్ద భక్తులకు కనీసం సౌకర్యాలు గుర్తించి ఏర్పాట్లు చేస్తే భక్తుల ఇబ్బందులు తొలగిపోతాయని ఇక్కడికి వచ్చే భక్తులు కోరుతున్నారు.



మెట్ల వద్ద పేరుకుపోయిన చెత్తా చెదారం



మహిళల కోసం ఏర్పాటు చేసిన గదుల్లో ఇలా..



50 ఫీట్ల ఎత్తుగల విగ్రహం



రాక్షసున్ని సంహరిస్తున్న కుమార్ గణేష్

## నేటి నుంచి గణేష్ నవరాత్రులు

» వాడవాడలా సందడి
» తొమ్మిది రోజులు వినాయకుడికి ప్రత్యేక పూజలు

మద్నూర్, ఆగస్టు 26 (ఆ ంధ్రజ్యోతి): నేటి నుంచి గణేష్ నవరాత్రులు ప్రారంభ ం కానున్నాయి. ఉమ్మడి మ ద్నూర్ మండలంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. మండప నిర్వాహకులు గణనాథులను ప్రతిష్ఠి ంచడానికి ఏర్పాట్లు చేశారు. మండల కేంద్రంలో 50 ఏళ్ల క్రితం ఏర్పడిన షేత్కరి గణే ష్ మండప నిర్వాహకులు 50 అడుగుల ఎత్తు గల అతిపెద్ద కాడెద్దులపై ఉన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. కుమార్ గణేష్ మండలి వారు రాక్షస సంహారాన్ని చూయిస్తూ గణనాథుని ప్రత్యేకంగా చేయించారు. మండల కేంద్రంలో గ్రామస్తులకు సంబంధించి సార్వజనిక్ గణేష్ మండ లి పేరుతో మట్టి గణపతిని ఏర్పాటు చేశారు. పంచభూతాలతో ఏర్పడినది భూమి, ఆకాశం, గాలి నీరు, నిప్పును దేవుళ్ళుగా కొలవడం, వేప, తులసి మొదలగు ప్రకృతిలో లభించే వాటిని ఆరాధించడం, హిందూ సంప్రదా యం మేరకు మట్టి గణపతులను అక్కడక్కడ నెలకొల్పుతున్నారు.

### తొమ్మిది రోజుల పాటు..

నేటి నుంచి నుంచి సెప్టెంబరు 4 వరకు గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తారు. ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ చేస్తారు. మండపాల వద్ద ప్రతిరోజు ప్రత్యేక పూజలు కుంకుమ పూజలు, హోమాలు, అన్నదానాలు, భజనలు, కీర్తనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాటుచేశారు.

### టీయూలో స్పాట్ అడ్మిషన్లు

డిచ్‌పల్లి, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో అడ్మిషన్లు పొందడానికి విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఆరతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. టీజీఎప్‌సెట్ 2025 పరీక్ష రాసి ఇంటర్ ఎంపీసీ పూర్తి చేసిన విద్యార్థులు అర్హులని, ఈనెల 26, 28, 29 తేదీల్లో స్పాట్ అడ్మిషన్లు ఉంటాయని తెలిపారు.

# తొమ్మిది రోజులూ పండుగే

» వజ్రోత్సవాలకు ఘనమైన ఏర్పాట్లు
» 75 ఏళ్లుగా ప్రత్యేకత చాటుతున్న రుద్రూరు గణేష్ ఉత్సవాలు

రుద్రూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎక్కడా లేని విధంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను రుద్రూరు మండల కేంద్రంలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. రుద్రూరులో జరిగే నవరాత్రి ఉత్సవాలకు ఓ ప్రత్యేకత ఉంది. ఇక్కడ నిర్వహించే ఉత్సవాలకు జిల్లా నలుమూలాల నుంచి భక్తులు తరలివస్తారంటే ఎంతంటి ప్రత్యేకత ఉందో అర్థం చేసుకోవచ్చు. 75 ఏళ్లగా రుద్రూరు సార్వజనిక్ గణేష్ మండలి ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగిస్తోంది. ఈ సంవత్సరం వజ్రోత్సవాలు నిర్వహించేందుకు నిర్వాహకులు ఘనమైన ఏర్పాట్లు చేశారు. తొమ్మిది రోజుల పాటు గ్రామంలో పండుగ వాతావరణం ఏర్పనుంది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ఉత్సవాలలో పాల్గొని సందడి చేస్తుంటారు.

### ప్రారంభమైందిలా ..

1950లో కాశీనాథ్ అప్ప, దశ హన్మాండ్లు, మొత్కురి నడ్పి గంగారాంలు శ్రావణ మాసంలో దశమి రోజున గ్రామంలోని తమ్మలి గంగారాం ఇంటి వద్ద గణనాథుడిని ఉంచేవారు. చవితి రోజున అక్కడి నుండి విఠలేశ్వర మందిరానికి తీసుకెళ్లి ప్రతిష్ఠించేవారు. నాటి నుంచి నేటి వరకు ఈ ఆనవాయితీ కొనసాగుతూ వస్తోంది. ఉత్సవాలలో భాగంగా సత్య హరిచంద్ర నాటకాలు నిర్వహించారు. ఆర్కెస్ట్రా వంటి సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగేవి. అప్పట్లోనే భక్తుల్లో ఈ కార్యక్రమాలతో జోష్ నింపారు. తర్వాత స్థానిక పెద్ద చెరువులో గణనాథుడిని నిమజ్జనం చేసేవారు. ఇలా గత 75ఏళ్లుగా ఈ ఆనవాయితీ కొనసాగుతూ వస్తోంది.

### భక్తుల కోలాహలం

నవరాత్రి ఉత్సవాల్లో భక్తుల కోలాహలం అధికంగా ఉంటుంది. రుద్రూర్ మండలంతోపాటు వర్ని, బీర్కూర్, బోధన్, ఎడపల్లి, చందూర్, మోస్రా, పోతంగల్, తెలంగాణ సరిహద్దులో ఉన్న మహారాష్ట్ర నుంచి ఉత్సవాలను తిలకించేందుకు భక్తులు భారీగా తరలివస్తుంటారు. గణనాథుడికి మొక్కులు చెల్లించుకోవడంతో పాటు వినాయక నిమజ్జనానికి ముందు రాత్రి నుంచి ఉదయం వరకు నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షిస్తుంటారు. జాతర సైతం నిర్వహించడం ఇక్కడ మరో ప్రత్యేకగా చెప్పవచ్చు.

### వజ్రోత్సవాలకు ప్రత్యేక కార్యక్రమాలు


వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. గణపతి పూజ, కుంకుమార్చన, లక్ష్మి గణపతి హోమం, ప్రతి రోజు ప్రవచనాలు, అన్న ప్రసాదాలు, రాత్రివేళ భజన కార్యక్రమాలు, పలు రకాల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశా రు. 75ఏళ్లు కావడంతో 75మంది దాతలు గణనాథుడికి విగ్రహానికి దాతలుగా ముందుకొచ్చారు. 75 మంది దాతలు ముందుకు రావడం విశేషం.

### ప్రత్యేక ఆర్షకణగా రథం

రుద్రూర్‌లో సార్వజనిక్ గణేష్ మండలి గణనాథుడి శోభాయాత్ర ఊరేగింపు కోసం వినియోగించే రథం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. గతంలో ట్రాక్టరును వినియోగించేవారు. ప్రస్తుతం 75సంవత్సరాలు పూర్తి కావడంతో మండల కేంద్రానికి చెందిన కృష్ణ సైకిల్ స్టోర్ యాజమాని రూ.4లక్షలతో ప్రత్యేకమైనరథాన్ని ముస్తాబు చేయించారు.



సిద్ది వినాయకుడిని ప్రతిష్టించే మండపం



ముస్తాబు చేసిన ప్రత్యేక రథం

### జబర్ధస్త్ టీంతో సాంస్కృతిక కార్యక్రమాలు

సిద్ది వినాయక 75వ వజ్రోత్సవాలలో భాగంగా సెప్టెంబరు 6న రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో ఈటీవీ జబర్ధస్త్ కళా బృందంతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తిపాటలు కళాకారులు, తెలంగాణ సంప్రదాయ గేయ కళాకారులు వస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



### ఘనమైన ఏర్పాట్లు చేస్తున్నాం

● చిదుర వీరేశం, విఠలేశ్వర ఆలయ అధ్యక్షుడు

వినాయక చవితి వజ్రోత్సవ వేడుకలను ఈ ఏడాది ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశాం. 75ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలతోపాటు సాంస్కృ తిక కార్యక్రమాలను నిర్వహించనున్నాం. రుద్రూరు సార్వజనిక్ ఉత్సవాల ప్రత్యేకతను చాటుతాం. ఉత్సవాలకు వచ్చే విరాళాలలో కొంతభాగాన్ని విఠలేశ్వర మందిర అభివృద్ధికి వినియోగిస్తున్నాం.



### 75 ఏళ్లుగా ఉత్సవాలు నిర్వహిస్తున్నాం

● తోట శంకర్, మాజీ సర్పంచ్

రుద్రూరు మండలకేంద్రంలో 75 ఏళ్లుగా సార్వజనిక్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నాం. ఎక్కడా లేని విధంగా ఉత్సవాలను నిర్వహించడంలో రుద్రూరులో ఆనవాయితీగా వస్తోంది. ఈసారి జబర్ధస్ టీమ్‌తోపాటు వివిధ కళాకారులతో సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. అన్నిరకాల ఏర్పాట్లు పూర్తి చేశాం.

జిల్లా యూనిట్‌గా నియోజకవర్గాల

# పునర్విభజన?

(5వ పేజీ తరువాయి)

ఉమ్మడి జిల్లా పరిధిలో నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాలను విభజించారు. దీంతో ఉమ్మడి జిల్లాలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య 9కి చేరింది. ఉమ్మడి జిల్లాలో నిజామాబాద్ అర్బన్, రూరల్, బోధన్, ఆర్మూర్, బాల్కొండ, కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్, బాన్సువాడ నియోజకవర్గాలు ఉండేవి. మరోసారి అసెంబ్లీ నియోజకవర్గాల పునర్‌విభజన చేసేందుకు కేంద్రం కసరత్తు ప్రారంభించింది. దీంతో కామారెడ్డి జిల్లాలో ఖచ్చితంగా రెండు కొత్త అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పడవచ్చని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

● **పునర్ విభజనపై నేతల్లో ఆశలు**

జిల్లాలో ప్రస్తుతం కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాలు ఉన్నాయి. కేంద్రం నియోజకవర్గాల పునర్‌విభజన చేపడితే ఆరుకు పెరుగుతుందని ఆశావహులు భావిస్తున్నారు. దీంతో ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన ద్వితీయ శ్రేణి నేతలు నియోజకవర్గాల పునర్ విభజనలో తమకు అవకాశం కలుగుతుందని ఆశతో ఉన్నారు. జిల్లాలో జుక్కల్ నియోజకవర్గం దశాబ్దాలుగా ఎస్సీ రిజర్వ్‌డ్‌గా ఉంది. పునర్‌విభజన సమయంలో రిజర్వేషన్‌లో మార్పు వస్తుందని ఆ ప్రాంత నేతలు భావిస్తున్నారు. జిల్లాలో ఓ నియోజకవర్గం ఎస్టీలకు రిజర్వ్ కావచ్చనే ప్రచారం జరుగుతోంది. అదేవిధంగా రాబోయే ఎన్నికల నాటికి చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్‌లు అమలుకానున్న నేపథ్యంలో రాజకీయాల్లో కొనసాగుతున్న మహిళ నాయకులతో పాటు కొందరు నాయకులు తమ కుటుంబ సభ్యులను రాజకీయాల్లో దింపేందుకు సిద్ధమవుతున్నారు. కొందరు నాయకులు ఇప్పటి నుంచే నియోజవర్గాల పునర్‌విభజన మహిళ రిజర్వేషన్‌ల గురించి లెక్కలు వేసుకుంటున్నారు. ఏ మండలం ఎటుపోతుంది కొత్తగా ఏ నియోజకవర్గం ఏర్పడుతుంది. మహిళ జనాభా ఎక్కువగా ఉంది. మహిళలకు రిజర్వ్ అయ్యే నియోజకవర్గాలు ఏవి అనే అంశాలపై అంచనా వేసుకుంటున్నారు. సార్వత్రిక ఎన్నికల నాటికి చట్టసభలలో మహిళ రిజర్వేషన్‌లు అమలు అయ్యే అవకాశాలు ఉండడంతో పలువురు మహిళల్లో ఆశలు చిగురిస్తున్నాయి. అయితే నియోజకవర్గాల పునర్ విభజన తర్వాతే ఏ నియోజకవర్గం మహిళలకు రిజర్వ్ అవుతుందనే దానిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## చిన్నారుల పట్ల అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తప్పవు



తనిఖీ చేస్తున్న అధికారి దయానంద్

నసురుల్లాబాద్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ సెంటర్‌లో చిన్నారుల పట్ల అంగన్‌వాడీ టీచర్లు అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తప్పవని మండల ప్రత్యేక అధికారి దయానంద్ అన్నారు. మంగళవారం నసుల్లాబాద్ మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు సెంటర్‌కు తప్పకుండా వచ్చేలా చూడాలని అంగన్‌వాడీ టీచర్‌ను ఆదేశించారు. అదేవిధంగా గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికారాన్ని అందజేయాలన్నారు. ప్రత్యేక అధికారి వెంట ఎంపీడీఓ రవిశ్వర్ గౌడ్, అంగన్‌వాడీ టీచర్, పంచాయతీ సెక్రెటరీ రాజేష్ ఉన్నారు.

## సేంద్రియ పద్ధతిలో పంటలను సాగు చేయాలి

మహమ్మద్‌నగర్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మహమ్మద్‌నగర్ మండలంలోని ముగ్దుంపూర్ శివారులోని వరి పంటలను మండల వ్యవసాయాధికారిణి నవ్య మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వరి పంటలో ఆకు ముడత ఉధృతిని గుర్తించి దాని నివారణకు కార్టప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్పీ మందును ఎకరాకు 400గ్రాముల చొప్పున స్ప్రే చేసుకోవాలని, యూరియా మోతాదును తగ్గించి పంటను సాగు చేయాలన్నారు. యూరియా ఎక్కువగా వాడటం వలన అనేక తెగుళ్ల పంటకు అవకాశం ఉందని దింతో పంట దిగుబడి తక్కువగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఈవో రేణుక, రైతులు పాల్గొన్నారు.

## మండలస్థాయి టీఎల్ఎం మేళా

సదాశివనగర్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): సదాశివనగర్ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం టీఎల్ఎం మేళాను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి యోసఫ్ మాట్లాడుతూ పలు విషయాలను స్పష్టంగా వివరించారు.ఈ మేళాలో పాల్గొన్న ఉపాధ్యాయులును మండల విద్యాశాఖ అధికారి అభినందించి, ప్రథమ, ద్వితియ బహుమతులు పొందిన ఉపాధ్యాయులకు మెమెంటక్ష, ప్రసంశ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, మండల బాధ్యులు పాల్గొన్నారు.

## న్యాయవాదిపై దాడిని ఖండిస్తూ నిరసన

బిచ్కుంద, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి కోర్టు పరిధిలో కేసు కోసం వెళ్లిన న్యాయవాది తన్నీరు శ్రీకాంత్‌పై ప్రతిపక్ష వ్యక్తులు కర్రలు,రాడ్‌లతో దాడిచేసి దౌర్జన్యం చేయడాన్ని ఖండిస్తున్నామని బిచ్కుంద నాయకులు తెలిపారు. మంగళవారం కోర్టు ప్రాంగణంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రకాష్‌పటేల్ మాట్లాడుతూ న్యాయవాదులుగా కేసులను బట్టి కోర్టులో వాదించడం జరుగుతుదని కక్షిదారులు ఇలా న్యాయవాదులపై దాడికి పాల్పడడం సిగ్గుచేటని అన్నారు.దాడిచేసినవారిపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శివాజీ, ఉపాధ్యక్షుడు రాజేష్, న్యాయవాదులు లక్ష్మన్‌రావు,విఠల్, మల్లేశ్వర్, షేక్ మహ్మద్, రవి పాల్గొన్నారు.

## డెంగీ బారిన మహిళ

బిచ్కుంద, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన సాబాబేగం అనే మహిళ డెంగీ బారిన పడినట్లు వైద్యుడు అబ్దుల్ సమద్ తెలిపారు. సాబాబేగం జ్వరం, కాళ్లు, చేతుల నొప్పులతో బిచ్కుంద ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి రాగా పరీక్షలు నిర్వహించగా డెంగీగా నిర్ధారణ అయిందని తెలిపారు. హస్గుల్‌కు చెందిన మరో వ్యక్తికి సైతం రక్తపరీక్షల నిమిత్తం పంపామని రిపోర్టు వచ్చాక వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

# మట్టి గణపతులతోనే మేలు



మైలారంలో గణపతుల అందజేత



మట్టి గణపతులు పంపిణీ చేస్తున్న అధికారులు



వినాయకులను అందజేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

నసురుల్లాబాద్/రామారెడ్డి, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): నస్రులాబాద్ మండలంలోని మైలారం గ్రామంలో మంగళవారం గ్రామస్తులకు దాతలు మట్టి గణపతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పేర్క శ్రీనివాస్, సాయిరాం యాదవ్, దాతలు లింగంగౌడ్, బొట్టే రమేష్, దడిగే చిన్నగంగారం, గ్రామస్తులు జగన్,కర్లం భాస్కర్,సాలే సాయిలు, ఐనాల కాశీరం, దడిగే భూమయ్య, దారా శంకర్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

**పెద్ద కొడప్‌గల్ :** పెద్ద కొడప్‌గల్ గ్రామ పంచాయితీ ఆవరణలో అధికారులు మట్టి గణపతులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో లక్ష్మి కాంత్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, నాయకులు నాగిరెడ్డి, సంజీవ్, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**కామారెడ్డిటౌన్ :** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 13,21,38 వార్డులో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్‌రెడ్డి మట్టి వినాయకులను పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్‌లు శంకర్‌రావు, తాటిలావణ్యప్రసాద్, జూలూరిసుధాకర్,రంగరమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**దోమకొండ(బీబీపేట) :** బీబీపేట ఎస్సై ప్రభాకర్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాల మట్టి వినాయకులనే పూజించాలని విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రకుమార్, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**బాన్సువాడ రూరల్ :** మండలంలోని బోర్లం ప్రాథమిక పాఠశాలలో వినాయక చవితి పండుగ సందర్భంగా విద్యార్థులు మట్టి గణపతులను తయారు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం గోపి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులను ఉపయోగించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోష్, చైతన్య, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

**రాజంపేట :** కొండాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అటవీశాఖఅధికారులు విద్యార్థులతో మట్టి వినాయక విగ్రహాలను తయారుచేయించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఫారెస్ట్ డిప్యూటిరేంజ్ అధికారి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



బీబీపేటలో విద్యార్థులు ర్యాలీ తీస్తున్న దృశ్యం



మట్టి గణపతులను తయారు చేసిన దృశ్యం

# జైజై గణేషా..

(5వ పేజీ తరువాయి)

వినాయక ఉత్సవాలు జరిగేందుకు అన్ని సంఘాల వారు ఏర్పాట్లు చేస్తున్నారు. గాంధీగంజ్‌లోని కిరాణ వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న కేధార్‌నాథ్ సెట్టింగ్ వినాయకుడు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలవనున్నాడు. ఇప్పటికే గాంధీ గంజ్ ప్రాంతంలో భారీ ఏర్పాట్లు చేయడంతో పాటు బారీకేడ్లను ఏర్పాటు చేశారు. రామారెడ్డి రోడ్డు నుంచి గాంధీ గంజ్‌లోకి వెళ్లే మార్గంలో, శాస్త్రీ ఆదర్శ సంఘం తదితర ప్రాంతాల్లో భారీ సెట్టింగ్‌లు వేస్తు ఉత్సవాలను ఘనంగా జరిపేందుకు సిద్ధమవుతున్నారు.

● **భారీ విగ్రహాల ఏర్పాటు**

ఈ ఏడాది భారీ విగ్రహాల ఏర్పాటుకు మండపాల నిర్వాహకులు ప్లాన్ చేసుకున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని అన్ని మండలాల్లో ఎప్పుడు లేనంతగా వార్డుల్లో విగ్రహాల ఏర్పాటుతో పాటు అతి భారీ విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారు. గల్లీగల్లీలో పదుల సంఖ్యలో వినాయకుల విగ్రహాలను ఏర్పాటు చేశారు. నేడు గణపతులను బ్యాండ్ మేళాలతో తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. భారీ విగ్రహాలు ఏర్పాటు చేస్తున్న సమయంలో విద్యుత్ వైర్లు తగిలి ప్రమాదం చోటు చేసుకునే అవకాశం ఉన్నందున నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. విగ్రహం ఏర్పాటు చేసే సమయంలో చిన్నపిల్లలు ఆ పరిసరాలలో ఉండకుండా చూసుకోవాలని పేర్కొంటున్నారు.

● **జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ ఆంక్షలు**

జిల్లా కేంద్రంలో వినాయక ఉత్సవాలు అయ్యేంత వరకు ట్రాఫిక్ ఆంక్షలను పోలీసులు అమలు చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి, దర్మశాల వద్ద భారీకేడ్లను ఏర్పాటు చేసి ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చూస్తున్నారు. ఇప్పటికే అన్ని ప్రధాన ప్రాంతాల్లో సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టారు. మఫ్టీలో షీటీం, ఇతర కానిస్టేబుళ్లను ఏర్పాటు చేసి ఆకతాయిలు, అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు తీసుకునేందుకు కసరత్తు చేస్తున్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

● **భిక్కనూరు సీఐ సంపత్‌కుమార్**



మాట్లాడుతున్న సీఐ సంపత్‌కుమార్

భిక్కనూరు, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): వినాయక మండపాల నిర్వహకులు నిబంధనలు ఉల్లంగిస్తే చర్యలు తప్పవని భిక్కనూరు సీఐ సంపత్‌కుమార్ అన్నారు. మంగళవారం భిక్కనూరు మండలకేంద్రంలోని పద్మశాలీ కళ్యాణ మండపంలో వినాయక మండపాల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధల నడుమ జరుపుకోవాలని, వినాయక మండపాల నిర్వహకులు తప్పనిసరిగా అనుమతి పొందాలన్నారు. అనుమతి ఉన్న మండపాలకు ప్రభుత్వం విద్యుత్‌ను ఉచితంగా అందజేయడం జరుగుతుందని, విద్యుత్‌కు సంబంధించిన పనులు చేసే సమయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఆంజనేయులు, విద్యుత్‌శాఖ ఏఈ సంకీర్త్, ఆర్ఐ బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియాతో రైతులకు మేలు



వరి పంటను పరిశీలిస్తున్న అధికారులు

బాన్సువాడ రూరల్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): రైతులు తమ పంట పొలాల్లో నానో యూరియా వాడకం వలన పంట అధిక దిగుబడి వస్తుందని ఏడీఏ అరుణ అన్నారు. మంగళవారం బాన్సువాడ మండలంలోని తాడ్కోల్ గ్రామంలో నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ నానో యూరియా వలన నియంత్రిత పోషక విడుదల, సులభంగా ఆకులు రాలిపోవడం ద్వారా మెరుగైనా పోషక సామర్థ్యం వంటి ప్రయోజనాలను అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో ఫయాజుల్లా, ఏఈవో రాణి, రైతులు భూంరెడ్డి, సాయిలు పాల్గొన్నారు.

● **వరి పంటను పరిశీలించిన ఏఈఈవో..**

బాన్సువాడ మండలంలోని చిన్నరాంపూర్ గ్రామ శివారులోని వరి పంటలను ఏఈవో దత్తేశ్వరి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వరి పంటలో దోమపోటును గుర్తించి దాని నివారణకు భూప్రోఫెజిన్ 25శాతం ఎస్సీ పురుగుల మందును ఎకరానికి 320మిల్లీగ్రాముల చొప్పున మందును పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు.

## ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్య కమిటీ ఎన్నిక

కామారెడ్డిటౌన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డిలో తెలంగాణ యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్య కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జైపాల్‌రెడ్డి, సెక్రటరీగా సుధాకర్, కోశాధికారిగా శ్రీనివాస్‌రాజ్, ఉపాధ్యక్షులుగా అరుణ్‌కుమార్, అసోసియేట్ అధ్యక్షులుగా సంజీవరెడ్డి, జాయింట్ సెక్రటరీగా రాజేశ్వర్‌రావు, నవీన్‌కుమార్‌లతో కూడిన కార్యవర్గాన్ని ఏర్పాటుచేశారు.

## విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి

లింగంపేట, అగస్ట్ 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అన్ని పాఠశాలలో విద్యార్థుల హజరు శాతాన్ని పెంచాలని విద్యార్థుల, ఉపాధ్యాయుల హజరును ఫేషియల్(ఆన్‌లైన్) అటెండెన్స్ తీసుకోవాలని ఎంఈవో శౌకత్ అలీ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హజరు తక్కువగా ఉన్న పాఠశాలల రివ్యూ తీసుకున్నారు.అదే విధంగా 2వ తరగతి చదివే విద్యార్థులకు తప్పని సరిగా కూడికలు, తీసివేతలు తప్పని సరిగా రావాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో మండలంలోని పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

## ఏటీసీలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

ఎల్లారెడ్డి రూరల్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఐటీఐలలో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌లను గ్రామీణ విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని ఎల్లారెడ్డి ఎంపీడీవో ప్రకాష్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి పట్టణంలోని ఐటీఐ కళాశాల ఐటీసీ కోర్సులలో నేరుగా ప్రవేశాలు పొందడానికి ఈ నెల 28లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అందుకే ఐటీసీల ద్వారా ప్రభుత్వం శిక్షణ ఇస్తుందన్నారు. 10 పాలసైన విద్యార్థులు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

వ్యవసాయ యంత్రాలకు

## దరఖాస్తు చేసుకోవాలి

పాల్వంచ, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ రంగంలో యాంత్రీకరణను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం సబ్సీడీపై యంత్ర పరికరాలను అందిస్తుందని పాల్వంచ మండల వ్యవసాయాధికారి శ్రీనివాస రావు అన్నారు. ఆయన మాట్లాడుతూ పవర్ స్ప్రేయర్లు, రోటోవేటర్లు, కల్టివేటర్లు, పవర్ టిల్లర్స్, తదితర పరికరాలు అందుబాటులో ఉన్నాయని మహిళ రైతులు ఎస్సీ, ఎస్టీలకు 50శాతం, ఇతర రైతులకు 40శాతం సబ్సీడీ ఉంటుందన్నారు. పరికరాలు కావాల్సిన రైతులు ఆధార్‌కార్డు, పట్టాదారు పాస్‌పుస్తకం, ట్రాక్టర్ పరికరాల కోసం ఆర్సీ, ఫోటోలతో రైతువేదికలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రీలత పాల్గొన్నారు.

● **మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు**

పాల్వంచ, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): పాల్వంచ మండలప్రజలకు వివిధ పార్టీల నాయకులు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు తోట బాల్‌రాజు, మండల అధ్యక్షుడు అనీల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె రమేష్‌గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నేత కూచని శేఖర్ వేర్వేరుగా మాట్లాడుతూ పండుగను ప్రతిఒక్కరు భక్తిశ్రద్ధల నడుమ జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయాపార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల

## ఖాతాల్లోకి పునాదుల బిల్లులు

ఎల్లారెడ్డి రూరల్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మండల పరిధిలోని జాన్కంపల్లి కుర్దు గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ముప్పడి రోజా ఖాతాలోకి మంగళవారం బేస్మెంట్ బిల్లు రూ.లక్ష జమైనట్టు ఎల్లారెడ్డి కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు పథకంలో బాగంగా లబ్దిదారులకు బేస్మెంట్ లేవల్ పూర్తి కావడంతో నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి రూ.లక్షల జమకావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో లబ్దిదారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు



బీఆర్ఎస్‌లో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

భిక్కనూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలకేంద్రానికి చెందిన ఎన్నారై, సమాజ సేవకుడు జ్ఞానప్రకాష్‌రెడ్డి తన అనుచరులతో కలిసి మంగళవారం మాజీ ఎమ్మెల్యే గంపగోవర్ధన్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి గంపగోవర్ధన్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడారు జ్ఞానప్రకాష్ తన స్వంత నిధులతో భిక్కనూరు బస్టాండ్‌ను అభివృద్ధి చేయడంతో పాటుగా భిక్కనూరులో పలు ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, పలు అభివృద్ధి కార్యక్రమాలను చేయడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రజలను మోసం తీరును చూసి పెద్దఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చాలామంది ముఖ్యంగా యువకులు చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తునికి వేణు, మాజీ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, అత్తెల్లి శ్రీనివాస్, బోండ్ల రాంచంద్రం, దప్పు రవి, మల్లేషం, పొట్టిగిని శంకర్, బస్వయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

మద్నూర్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పెద్ద ఎక్లారా సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో డోంగ్లి పీహెచ్‌సి, ఎంఎల్ హెచ్‌పి బసవరాజ్ బాలికలకు వైద్య పరీక్షలను నిర్వహించి కావాల్సిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం స్వరూప, ప్రిన్సిపాల్ స్వప్న పాల్గొన్నారు.

## మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

నసురుల్లాబాద్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): నసురుల్లాబాద్ మండలం మైలారం గ్రామ శివారులో గల కొచ్చేరి మైసమ్మ ఆలయంలో మంగళవారం భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కాకుండా వివిధ మండలాల భక్తులు వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం కొచ్చేరి మైసమ్మ తల్లి అని అన్నారు.

## పట్టణంలో 2కే రన్



2కే రన్‌ను ప్రారంభిస్తున్న ఏఎస్పీ

కామారెడ్డిటౌన్,ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): భారత హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా యువజన క్రీడ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం 2 కే రన్ నిర్వహించారు.ఈ రన్‌ను ఎస్పీ చైతన్యరెడ్డి జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం నుండి ఇందిరాగాంధీ స్టేడియం వరకు వివిధ క్రీడరంగాల్లోని యువకులతోకలిసి 2 కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ వీణ, కమీషనర్ రాజేందర్‌రెడ్డి, డీవైఎస్ఓ వెంకటేశ్వర్‌గౌడ్, గెరిగంటి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## పనుల్లో నాణ్యత పాటించాలి

● పీఆర్ డిప్యూటీ ఇంజనీర్ శారద



జీపీ భవన నిర్మాణానికి మార్క్అవుట్ ఇస్తున్న అధికారి శారద

బీర్కూర్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని పీఆర్ డిప్యూటీ ఇంజనీర్ శారద కాంట్రాక్టర్‌కు సూచించారు. పనుల జాతర కార్యక్రమంలో భాగంగా బీర్కూర్ తండాలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ప్రభుత్వం 20 లక్షల నిధులు మంజూరు చేయడంతో పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాకు తరలిన ఉపాధ్యాయులు



ధర్నాకు తరలిన ఉపాధ్యాయ సంఘం నేతలు

పెద్ద కొడప్‌గల్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాకు పెద్దకొడప్‌గల్ మండలం నుంచి ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు తరలివెల్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అడాకసీ జీవో నెంబర్ 02 వలన ఎస్సీ, ఎస్టీ బిసి వర్గాల వారికి రిజర్వేషన్‌లోనే చూపెడుతున్నారని ఓపెన్‌లో వచ్చిన వారికి కూడ రిజర్వేషన్‌లో చూపెట్టడం వలన నష్టం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ నాయకులు లింగం, లక్యా, నాగ్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలి



మద్నూర్‌లో రాహుల్ గాంధీకి పోస్ట్ చేస్తున్న ఉద్యమకారులు

మద్నూర్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి 250 గజాల ఇంటి స్థలం, పది లక్షల రూపాయలు ఆర్థిక సహాయం, అమలు చేయాల్సిందిగా కోరుతూ రాహుల్ గాంధీకి పోస్టు కార్డులను మద్నూర్ ఉద్యమకారులు పోస్టు చేశారు. ఈ సందర్భంగా మండల ఉద్యమ కారుల ఫోరం అధ్యక్షులు తూమ్ హన్మాండ్లు మాట్లాడుతూ ఇప్పటికైన రాహుల్ గాంధీ స్పందించి ఉద్యమకారులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల పోరం సభ్యులు శివరాం, విఠల్, అంజయ్య, విఠల్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు లబ్ధి చేకూర్చే పనులకే ప్రాధాన్యం



ఏర్పాటు చేసిన వాటర్ హార్వేస్టింగ్

మద్నూర్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద వ్యవసాయ కూలీల వలసలను నివారించి స్థానికంగా పనులు కలిపించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసింది. ఉపాధి హామీ పనులను ఆసరాగా తీసుకొని కొందరు అక్రమాలకు పాల్పడుతుండటానికి పరిశీలించిన కేంద్ర బృందం పనుల ఎంపిక తీరును పూర్తిగా మార్చింది. రైతులకు లబ్ధి చేకూర్చే పనులకే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. ఈ పథకం కింద వచ్చే మెటీరియల్ కాంపోనెంట్ నిధులను పశువుల పాకలు, గొర్రెల షెడ్డు, పౌల్ట్రీ ఫామ్ లు, కంపోస్ట్ షెడ్డు, చెక్ డ్యాములు, నీటి కుంటలు వంటి పనులకు వేచ్చిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పనుల జాతర పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, పిఆర్ ఇంజనీరింగ్, గ్రామీణ నీటి సరఫరా, స్వచ్ఛభారత్ మిషన్, తదితర విభాగాల సమన్వయంతో వివిధ వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించింది. ఇందులో అంగన్‌వాడి, గ్రామపంచాయతీ భవనాలు, పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం వంటి పనులను చేపట్టనున్నారు.

**ఎంపిక చేసిన పనులను ప్రారంభిస్తున్నాం : ఎంపీడీవో రాణి**

ఉమ్మడి మద్నూర్ మండలంలో ఉపాధి హామీ పనుల జాతర కింద ఆయా గ్రామాల్లో గుర్తించిన పనులు చేపట్టనున్నామని వాటిని అత్యంత పారదర్శకంగా పనులు జరిగేలా పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నమని ఉపాధి హామీ పథకం కింద గ్రామాలకు లబ్ధి చేకూర్చే శ్రీకారం చుట్టాం.

## వరి పంటకు నీరు విడుదల

దోమకొండ, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): దోమకొండ మండలకేంద్రంలోని గుండ్ల చెరువు పక్కన ఉన్న వరి పంటలకు మంగళవారం ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఇరిగేషన్ డీఈ సరిత తూము నుండి నీటిని విడుదల చేవారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువు ఆయకట్టు కింద వేసిన వరి పంటలకు తూము నుండి నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## పదోన్నతిపై ఐదుగురు ఉపాధ్యాయుల బదిలీ

రాజంపేట, ఆగస్టు 06 (ఆంధ్రజ్యోతి): రాజంపేట మండల కేంద్రంలోని మండల విద్యాధికారి కార్యాలయంలో మంగళవారం పదోన్నతి పొంది బదిలీ అయిన ఐదుగురు ఉపాధ్యాయులకు రిలివ్ ఆర్డర్‌లను ఎంఈవో పూర్ణచందర్‌రావు అందించారు. నూతన ఉపాధ్యాయులు నలుగురు పదోన్నతిపై మండలానికి వచ్చినట్లు తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత

భిక్కనూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన ముత్తనోళ్ల సుగుణ అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబానికి మంగళవారం గ్రామ యూత్ ఫర్ యూనిటీ ప్రతినిధులు రూ.11వేలను అందజేశారు. వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి యూత్ ఫర్ యూనిటీ కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సినిమా గైడ్

**కామారెడ్డి**

ప్రియ 70- వార్-2

ప్రియ 35- మహావతర్ నరసింహ

దర్శన్-పరదా,బన్ బటర్ జామ్

**బాన్సువాడ**

| | |
|---|---|
| మహేశ్వరి | వార్ 2 |
| వెంకటేశ్వర | కూలీ |

**చికెన్ ధరలు**

| రకం | సుగుణ | వెన్‌కాబ్ |
|---|---|---|
| లైవ్ | రూ.140 | రూ.150 |
| స్కిన్ | రూ.160 | రూ.170 |
| స్కిన్‌లెస్ | రూ. 200 | రూ.210 |